సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 56 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 13.06.2025




# బడి గంట మోగింది

- ఘనంగా పాఠశాలల పునఃప్రారంభం
- పిల్లలకు గ్రాండ్ వెల్‌కం చెప్పిన టీచర్లు

2లో

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం రఘునాథపల్లి మండలం కంచనపల్లిలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, నిడిగొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి నివేదికలను అందజేయాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమైనందున ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగరాదని, అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టరు వెంట జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ ఏఈ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యతోనే సమాజంలో గుర్తింపు

- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసిన కలెక్టర్

2లో

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way








# చదువుతోనే సమాజంలో గుర్తింపు

- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసిన కలెక్టర్

జనగామ, మన చౌరాస్తా : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో జనగామ మండలం ఎర్రకుంట తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం కలెక్టర్ పునః ప్రారంభించారు. అనంతరం పిల్లలతో, తల్లిదండ్రులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి విద్య ప్రాధాన్యత ను, పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారికి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, పౌష్టికాహారం, మెరుగైన విద్య ను అందిస్తుందన్నారు. జిల్లాలో 0 శాతం నమోదు ఉన్న 75 స్కూల్లకు సంబంధించి బడి బాటలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను అవగాహన పరిచి.. చైతన్యం తీసుకవస్తు ఆయా పాఠశాలల పునః ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ పాఠశాలకి 28 మంది విద్యార్థులను వచ్చేలా కృషి చేసిన రేష్మ టీచర్ ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని విద్యార్థులు బాగా చదివి మంచి స్థానంలో నిలబడాలన్నారు. ప్రభుత్వం ప్రతీ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్స్, పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తమ పిల్లలు ప్రతి రోజు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రి ప్రైమరి విద్యకి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలన్నారు. గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాకి మూడో స్థానం లభించిందని, ఇలాగే మన జిల్లా విద్యా రంగంలో ముందంజలో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్ అందించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓలు,



మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు కూడా వారి వారి పరిధిలో గల పాఠశాలలను గురువారం సందర్శించారు. కార్యక్రమంలో డీఈఓ భోజయ్య, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



















# సొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

బచ్చనపేట, మన చౌరాస్తా : పేద ప్రజలు కలలుగన్న సొంతింటి కలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుందని జనగామ మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో వరిమడ్ల చంద్రయ్య ఇల్లు పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళను అందించి, నిరుపేదలు కలలు కన్నా సొంతింటి కలను నెరవేర్చరని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లుగా పరిపాలించి ఏనాడు కూడా పేదలకు న్యాయం చేసిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుంటుందని వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలిచి ప్రజాక్షేత్రంలో ఉంటుందని ఆయన తెలియజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పండుగలో పాల్గొని ఆలయంలో



ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి

జనగామ, మన చౌరాస్తా : ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అదే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం జనగామ మండలం ఎర్రకుంట తండా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్మాణాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మాలోత్ అనిత భర్త వెంకటేశ్వర్లుతో కలెక్టర్ మాట్లాడారు. మాలోత్ అనిత ఇల్లు లెంటల్ స్థాయికి రావడంతో కలెక్టర్ అనిత భర్త వెంకటేశ్వర్లు అభినందిస్తూ స్లాబ్ ను కూడా త్వరగా వేయాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతితో సమస్యలు పరిష్కారం

తరిగొప్పుల : తరిగొప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కలెక్టర్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు పహానీలతో రెవెన్యూ సదస్సులకు హాజరై సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని, అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రామారావు, సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఆంధ్రయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

బచ్చన్నపేట, మన చౌరస్తా : బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి జడ్పి పాఠశాలలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నర్రా భవానీ పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మీడియం బోధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పిఈటి పాల్గొన్నారు.



## మూడు స్కూల్ బస్సులు సీజ్

జనగామ, మన చౌరాస్తా : విద్యాసంస్థల పునః ప్రారంభం దృష్ట్యా రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జనగామ చౌరస్తాలో ప్రత్యేక విజిలెన్స్ అధికారి పాహిమా సుల్తానా( అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్) తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని మూడు స్కూలు బస్సులను సీజ్ చేశారు. సాన్ మరియా స్కూల్ సంబంధించి రెండు స్కూల్ బస్సులు, న్యూ క్రియేషన్ స్కూల్ సంబంధించి ఒక బస్సు సీజ్ చేశారు.

## పిడుగుపాటుతో గేదె మృతి

బచ్చన్నపేట, మన చౌరాస్తా: ఉరుములు మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుకు ఓ గేదె మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని గురువారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే... బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన రైతు ఐలోని ఎల్లారెడ్డికి చెందిన గేదె అకస్మాత్తుగా పిడుగుపాటుకు గురై అక్కడిక్కడే మృతి చెందింది. దాని విలువ రూ. రూ.70 వేలు ఉంటుందని తెలిపారు. దింతో బాధిత రైతు బోరున విలపించాడు. బాధిత రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని రైతు సంఘాల నాయకులు కోరారు.

## చేర్యాలలో పిచ్చికుక్క స్వైరవిహారం

### 15 మందికి తీవ్ర గాయాలు

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల మున్సిపల్ కేంద్రంలో 4వ వార్డు సమీపంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి సుమారు 15 మందికి గాయాలు చేసిన సంఘటన పట్టణ కేంద్రంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చేర్యాల పట్టణ కేంద్రంలో గురువారం ఓ శుభకార్యానికి హాజరైన సుమారు 15 మంది పై కుక్క దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రాథమికచికిత్స నిర్వహించిన అనంతరం ఒకరిద్దరిని మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్ మాట్లాడుతూ కుక్కను బంధించే వరకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యం చదవాలి

### అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, మన చౌరాస్తా : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థిని విద్యార్థుల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి కార్పొరేట్ కళాశాలలో చేరేందుకు అవకాశం కల్పించినందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వం ప్రవేట్ విద్యాసంస్థల్లో కార్పొరేట్ కళాశాలల్లో సీట్లను కేటాయించిన పత్రాలను 15 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో కళాశాలల్లో చేరికకు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని, పోటీ తత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత చదువు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలోను, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, జ్యోతిరావు పూలే, తదితర పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంటర్ విద్యకు చక్కని అవకాశం కల్పించి కార్పొరేట్ స్థాయిలో సీట్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవ




డంతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచినట్లు అయిందని అన్నారు. తద్వారా నాణ్యమైన విద్యకై కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్య అందిస్తున్న శ్రీ చైతన్య హైదరాబాద్, బోడుప్పల్, ట్రినిటీ, కరీంనగర్ లలోని ప్రైవేట్ కళాశాలల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు 25 మంది విద్యార్థులకు అవకాశం లభించగా 15 మంది విద్యార్థులకు అడ్మిషన్ లేఖలను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, మైనారిటీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు డాక్టర్ విక్రమ్, రవీందర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

## అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ

ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడిరది. ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ- కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు- ఇండస్ట్రీలోను, ఇటు- ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్  స్టైల్‌లో వినోదం, భావోద్వేగం, క్లాస్-మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.











# బేబీ బంప్‌తో లావణ్య త్రిపాఠి

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.